కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 19, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# మాట నిలుపుకున్న పువ్వాడ

- జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీకి కేబినెట్ ఆమోదం
- ఇరిగేషన్ స్థలం మొత్తం 23 ఎకరాల్లో జర్నలిస్ట్లకు ఇళ్ళ స్థలాలు
- అతి త్వరలో పంపిణీ చేస్తామన్న మంత్రి పువ్వాడ

2 లో

## మీ తరపున సీఎంతో
# మాట్లాడుతం

- కొట్లాడుతం.. సమస్య సాధించే వరకు వదిలిపెట్టం
- జర్నలిస్టుల ఇండ్లస్థలాల కోసం మహాధర్నాలో తమ్మినేని
- మేనిఫెస్టోలో పెడతాం..
- కాంగ్రెస్, వైస్సాఆర్టీపీ, టీజేఎస్, సీపీఐ, బీయస్పీ మద్ధతు..

హైదరాబాద్ బ్యూరో, మే 18, కెరటం న్యూస్

**మీ తరపున సీఎంతో** మాట్లాడుతం.. కొట్లాడుతం...ఇండ్ల స్థలాల సమస్య సాధించే వరకు వదిలిపెట్టం. సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలు, బాహ్యశక్తుల మద్ధతు కొంత వరకు సమస్యను సాధించడంలో తోడ్పడుతుంది. అది మాత్రమే సరిపోదు. జర్నలిస్టులు ఐక్య పోరాటంతోనే సమస్యను సాధించగలరు. రాబోయే కాలంలో ఈ పోరాటాన్ని కొనసాగించాలి. సీపీఐ(ఎం) మీ పక్షాన నిలబడుతుంది. ఇది ఎన్నికల సంవత్సరం. ఊరించడానికి కొంత మందికైనా ఇచ్చే అవకాశముంది. అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పిల్లి రాంచందర్ అధ్యక్షతన గురువారం హైదరాబాద్ లోని ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కాంగ్రెస్, సీపీఐ(ఎం), వైఎస్సాఆర్టీపీ, టీజేఎస్, బీయస్పీ పార్టీలు సంపూర్ణ మద్ధతు తెలిపాయి. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ తరపున జర్న లిస్టుల ఇండ్ల స్థలాల డిమాండ్ కు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ప్రపంచ చరిత్రలో అనేక రాజ్యాలు, రాజులు మారారనీ, ప్రతి సందర్భంలో పాలనను విమర్శించడంలో సరిదిద్దడంలో సమాజంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయుధాలతో హింసావాదం వస్తే, రక్తపాతం లేకుండానే భావ విప్లవాన్ని సాధించింది జర్నలిస్టులేనని కొనియాడారు. ప్రభు మిగతా 2లో..









## ధాన్యం, మొక్కజొన్న సేకరణలో
# వేగం పెంచాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, మే 10-కెరటం న్యూస్ :

ధాన్యం, మొక్కజొన్న సేకరణలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లతో, కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రాల్లో సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు రవాణా అయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మిగతా 2లో..

## పేదలకు 'నామ'
# ఆర్థిక భరోసా

- పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- పార్టీలకతీతంగా పేదలకు సాయం
- ప్రతి నెలా కోటి విలువైన చెక్కుల పంపిణీ
- నాలుగేళ్లలో రూ.50 కోట్ల సాయం
- నామకు అండగా ఉండాలి
- మూడోసారి కేసీఆర్ను గెలిపించుకోవాలి
- 66 మందికి రూ.21,32,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన నల్లమల వెంకటేశ్వరరావు



ఖమ్మం, మే 18-కెరటం న్యూస్ :

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు,** ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, కృషి వల్ల పేదలకు పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ సాయం అందుతుందని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజక వర్గాలకు చెందిన 66 మందికి మంజూరైన రూ. 21,32,500 విలువైన మిగతా 2లో..

## మీ తరపున సీఎంతో

# మాట్లాడుతం

(మొదటి పేజీ తరువాయి..)

త్వాలనే మార్చగలిగిన శక్తి కలిగిన జర్నలిస్టులు అవే ప్రభుత్వాలను ఇండ్ల స్థలాల కోసం అడిగే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవం, సత్యం, ప్రజల్లో ఉన్న అసంతృప్తిని వ్యక్తీకరించేది జర్నలిజం అన్నారు. ఆ రకమైన విలువలను జర్నలిస్టులు పాటించాలని అభిప్రాయపడ్డారు. సమాజం, ప్రభుత్వం సక్రమంగా నడవాడనికి ప్రయత్నిస్తున్న జర్నలిస్టులకు కూడా కుటుంబాలు ఉంటాయన్న సంగతిని ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇది వరకే జర్నలిస్టులకు ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, ఊరించిందనీ, నమ్మించిందని, సుప్రీంకోర్టులో కేసు ఇండ్ల స్థలాలిచ్చేందుకు అడ్డంకిగా ఉందనీ, తాము ఏదో చేద్దామనుకుంటే సుప్రీంకోర్టు దుర్మార్గంగా అడ్డుపడిందన్నట్టు నమ్మబలికారని విమర్శించారు. . కేసు పరిష్కారమైన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇచ్చే సంకల్పం లేదని అర్థమైందని తమ్మినేని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సీఎం కేసీఆర్ తో తాము కలిసిన సమయంలో 20 డిమాండ్లను చేశామనీ, అందులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్ ఉందని తెలిపారు. దానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. మరో సందర్భంలో ఖమ్మం బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో సీఎం కేసీఆర్ కు మౌఖికంగా ఈ విషయాన్ని గుర్తు చేస్తే అదే సానుకూలతను మాటల్లో కనబరిచినా అమలు చేయలేదని విమర్శించారు.

### గతంలో ఇచ్చాం.. మళ్లీ అధికారంలో వచ్చాక ఇస్తాం: చామల కిరణ్ కుమార్ రెడ్డి

గతంలో అధికారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇండ్ల కోసం స్థలం కేటాయించిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మీడియా ఇన్ ఛార్జి చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామనీ, ఈ అంశాన్ని మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండే జర్నలిజాన్ని సీఎం కేసీఆర్ బతుకనియ్యడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై జర్నలిస్టుల పోరాటం కొనసాగించాలనీ, కాంగ్రెస్ పార్టీ పోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు.

### మేనిఫెస్టోలో పెడతాం: షర్మిల

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్ ను వైఎస్సార్టీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పెడతామని ఆ పార్టీ అధ్యక్షురాలు షర్మిల హామీ ఇచ్చారు. సాధించుకున్న బంగారు తెలంగాణలో తమ కనీస అవసరాలు తీర్చమని జర్నలిస్టులు ధర్నా చేస్తున్నారంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత దౌర్భాగ్యమైందో అర్థమవుతుందని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జవహర్ లాల్ నెహ్రూ హౌజింగ్ సొసైటీ పేరుతో 70 ఎకరాలను కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం వైఎస్సార్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆ తర్వాత అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో పాటు సీఎం కేసీఆర్ జర్నలిస్టులను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ జిల్లా ఆ జిల్లా మాట, ఏ పూటకు ఆ మాట అన్న చందంగా, జర్నలిస్టుల సమస్యలన్ని తనకు లోతుగా అర్థమైనట్టుగా నమ్మబలికిన కేసీఆర్ హామీ నెరవేర్చలేదని విమర్శించారు. జర్నలిస్టులు చేసే ప్రతి పోరాటంలో వైఎస్సార్టీపీ భాగస్వామి అవుతుందని తెలిపారు.

### సంఘటిత పోరాటంతోనే సాధ్యం: కోదండరాం

సంఘటిత పోరాటంతోనే జర్నలిస్టులు ఇండ్ల స్థలాలను సాధించుకోగలుగుతారని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. రాష్ట్రంలో స్థలాలున్నప్పటికీ....జర్నలిస్టులకు మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు. మీడియా యాజమాన్యాలను జేబులో పెట్టుకున్న బీఆర్ఎస్ సర్కారు జర్నలిస్టులతో తమకు అవసరం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రతి ఏడాది రూ. 500 నుంచి రూ. 600 కోట్లను ప్రకటనల రూపంలో ఇస్తూ మీడియా యాజమాన్యాలను ప్రభుత్వం ప్రసన్నం చేసుకుంటున్నదని తెలిపారు. తెలంగాణ ఉద్యమం నిలబడిందే జర్నలిస్టుల వల్ల అని గుర్తుచేశారు. గతంలో మాదిరిగా సామాన్యులు భూములను కొనే పరిస్థితి లేదనీ, వాటి రేట్లు పెరిగేలా ప్రాజెక్టుల ప్రచారాలు చేశారన్నారు. ఇక ప్రభుత్వం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, బీయస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రుద్రవరం సునీల్, జర్నలిస్టు అధ్యయన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, సాధిక్, జేసీహెచ్ సీఎల్ కార్యదర్శి ఎం.ఎస్.హాష్మీ తదితరులు మాట్లాడారు.

**తీర్మానం..:** అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలివ్వాలని... టీడబ్ల్యూ జేఎఫ్ ప్రదాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి మహాధర్నాలో జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు పులిపాక ఆనందం, గుడిగ రఘు, రాష్ట్ర కార్యదర్శి గంద్ర నవీన్, సలీమా, రాజశేఖర్, చంద్రశేఖర్,కె. వివేక్, బి. విజయకుమార్, ఆర్. వెంకటేశ్వర్లు, పి. కృష్ణ, పి. భిక్షపతి, నిరంజన్, దామోదర్, రామకృష్ణ, హెచ్? యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. జగదీశ్వర్, బి. అరుణ్ కుమార్, నాయకులు రమేష్, రేణయ్య, మాధవరెడ్డి, కాలేజ్, సర్వేశ్వర్, లక్ష్మణ్? రావు, రత్మాకర్, బ్రహ్మానందం, జీవన్, శ్రీనివాస్?,లలిత,విజయ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మాట నిలుపుకున్న మంత్రి పువ్వాడ

వనం నాగయ్య-కెరటం న్యూస్ :

ఖమ్మం జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన మాట నిలుపుకున్నారు. ఇప్పటికే ఖమ్మం నగర జర్నలిస్ట్ లకు ఇళ్ళ పట్టాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ హామీ మేరకు 5ఎకరాల్లో జర్నలిస్ట్ లకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వం ప్రత్యేక జారీ చేసింది. 5 ఎకరాలు స్థలం సరిపోదని, అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఅర్ ని కోరిన స్థానిక ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు నేడు హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఅర్ ఆమోదం తెలిపారు. ఇప్పటికే స్థలం గుర్తించామని, ప్రతి జర్నలిస్టుకూ 200 గజాలు ఇవ్వనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో పని చేసే జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు పంపిణీ చేస్తామన్నారు.

## ధాన్యం, మొక్కజొన్న సేకరణలో

# వేగం పెంచాలి



(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. జిల్లా వ్యాప్తంగా 236 ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, ఇప్పటి వరకు 186 కేంద్రాల ద్వారా 9,743 మంది రైతుల నుండి 90,651.680 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చెందినట్లు ఆయన తెలిపారు. 84,667.440 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లులకు తరలించినట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 1,633 మంది రైతులకు 19కోట్ల 88లక్షల 55వేల 128లు ధాన్య మొత్తం వారి వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆన్లైన్ నమోదులు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. రవాణాకు వాహనాల ఏర్పాటు వెంట వెంటనే చేపట్టాల న్నారు. ధాన్య సేకరణ ఎక్కువగా జరుగుతున్న కేంద్రాల వద్దకు అవసరమైన లారీల ఏర్పాటు చేయాలన్నారు. గన్నీ బ్యాగులు అవసరమైన చోట ముందస్తుగా అందజేయాలన్నారు. జిల్లాలో 41 మొక్కజొన్న సేకరణ కేంద్రాలను ప్రతిపాదించి, ఇప్పటికి 31 కేంద్రాలను పారంభించినట్లు తెలిపారు. 11 కొనుగోలు కేంద్రాల్లో 751 మంది రైతుల నుండి 4,623.903 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఏక్యూ ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. కేంద్రాల వద్ద రైతులు, హమాలీ లకు నీడకు షామియానా, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఆయా ప్రదేశాల్లో ధాన్యం, మొక్కజొన్నల దిగుబడిని బట్టి కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులు ముందస్తుగా ఇండెంట్ చేసుకోవాలని, లారీలు వెంటనే వచ్చేలా అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు ఏ దశలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, డిఆర్డీవో విద్యాచందన, డిసిఓ విజయ కుమారి, డిసిఎస్ఓ రాజేందర్, ఆర్టీవో కిషన్ రావు, డిఎంసీఎస్ సోములు, డిఎంఓ నాగరాజు, డిఎం మార్క్ ఫెడ్ సునీత, ఏడి అగ్రికల్చర్ సరిత, భారత ఆహార సంస్థ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు రాజేశ్వర రావు, అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు 'నామ'

# ఆర్థిక భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

సీఎంఆర్ఎఫ్ చెక్కులను రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు ఆయా నియోజకవర్గాలకు చెందిన నాయకులతో కలిసి, లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఎంపీ నామ ప్రత్యేక చొరవతో సీఎంతో మాట్లాడడం వల్ల ప్రతి నెలా కోటీ రూపాయలకు తక్కువ కాకుండా సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కుల రూపంలో పేదలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ నాలుగేళ్లలో రూ. 50 కోట్లకు పైగానే ఎంపీ నామ నాగేశ్వరరావు ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. మరోవైపు తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నామ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని అన్నారు. ఏ పార్టీ అని చూడకుండా అర్హత కలిగిన వారందరికీ సీఎంఆర్ఎఫ్ సాయం అందించడం జరుగుతుందని, గతంలో ఇందుకు భిన్నమైన పరిస్థితి ఉండేదని, పైరవీలు, సిఫార్సులు చేస్తే ఒకరిద్దరికి మాత్రమే సీఎంఆర్ఎఫ్ సాయం అందేదని నల్లమల పేర్కొన్నారు. నేడు కుల, మత, పార్టీలకతీతంగా భారీ ఎత్తున పేదలకు సాయం అందించడం కేసీఆర్ ప్రత్యేకత అన్నారు. దేశంలోనే తెలంగాణా నెంబర్ వన్ అభివృద్ధితో దూసుకుపోతుందని, ప్రతి ఒక్కరికీ ఏదో రూపంలో లబ్ధి చేకూరుస్తున్న కేసీఆర్ ను రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించుకుని, మూడోసారి సీఎంగా చేస్తేనే మిగిలిపోయిన అభివృద్ధిని చేసుకోగలుగుతామని నల్లమల తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందిన ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి,తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకుని, కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ నాయకులు పోట్ల శ్రీను,తన్నీరు రవి, గోడ్డేటి మాధవరావు , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, దిశ కమిటీ సభ్యురాలు చింతలచెర్వు లక్ష్మీ, సింగరేణి మండల నాయకులు బత్తుల శ్రీనివాసరావు, ఏన్కూరు మండలం గార్లోడ్డు సొసైటీ డైరెక్టర్ కొనకంచి వెంకటేశ్వర్లు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# వైరా మండలంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో కలెక్టర్ ఆదేశాలను విస్మరించారని రైతుల ఆందోళన



**వైరా, కెరటం న్యూస్**

వైరా మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల ను మార్క్ ఫెడ్ అధికారులు పట్టించుకోవడం లేదని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని వైరా మధిర రహదారి గొల్లపూడి కేంద్రం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గొలైన్ పాడు, గొల్లపూడి, అష్ణగుర్తి రైతులు అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మండలం గొల్లెన్ పాడ్ అష్ణగుర్తి గొల్లపూడి, పాలడుగు, వల్లా పురం,రెబ్బవరం గ్రామాల్లో వేయి ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు అయింది అని జిల్లా కలెక్టర్ గౌతమ్ సోమవారం గ్రీవెన్స్ లో రైతులు విజ్ఞప్తి మేరకు గొల్లపూడి, గోలైన్ పాడ్ అష్ణగుర్తి సమీపంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మార్క్ ఫెడ్ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ కి సూచించారు మార్క్ ఫెడ్ అధికారులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని ఆరోజు జిల్లా కలెక్టర్ కి చెప్పి నాలుగు రోజులు గడిచినా పట్టించుకోకుండా రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు తమ పంట అమ్ముకునే స్థితికి తీసుకువచ్చారు అని అన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని వైరా మండలంలో కొన్ని గ్రామాల్లో అసలు ప్రభుత్వం లో ఏ శాఖ ధాన్యం కొనుగోలు చేస్తుందో రైతులకు అర్థం కావడం లేదని అన్నారు, సమస్య జిల్లా అధికారులు దృష్టి కి పోవడం తో అదనపు కలెక్టర్ మధుసూదనరావు, మార్క్ ఫెడ్ డియం సునిత శనివారం నాటికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, వైరా సొసైటీ చైర్మన్, బొర్రా రాజా, సిఈఓ నరిసింహరావు ధాన్యం కొనుగోలు శుక్రవారం నుంచి ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు దీనితో రైతులు ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, గొలైన్ పాడు ఉప సర్పంచ్ వెంపటి చంద్రశేఖర్, అమరనేని అప్పారావు, అమరనేని వెంకటేశ్వరావు నల్లమోతు రాజబాబు వెంపటి రాజా చంద్ర ప్రసాద్ వెంకట్రావు రాజేంద్ర ప్రసాద్, నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు..

## ఎంపీ రవిచంద్ర హర్షం

### సీఎం కేసీఆర్, హరీష్, పువ్వాడ లకు కృతజ్ఞతలు

**ఖమ్మం, మే 18, కెరటం న్యూస్**



ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటా యిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంతోషం వ్యక్తం చేశారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో జర్నలి స్టులకు ఇచ్చిన మాట నెరవేర్చి నందుకు సీఎం కేసీఆర్, ఆ బాధ్యత ను వెంటపడి నెరవేర్చిన ఆర్థిక మంత్రి హరీష్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జర్నలిస్టులు పలు మార్లు ఇళ్ల స్థలాల సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని.. సమస్య తీవ్రతను తాను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని రవిచంద్ర గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్ల పర్యవేక్షణకు తన ఇంట్లో బస చేసిన ఆర్థిక మంత్రి హరీష్ రావు కు ఈ సమస్య పై పదే పదే నివేదించడం జరిగిందన్నారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ కనబరిచి.. దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపినందుకు ఎంపీ రవిచంద్ర ప్రశంసించారు. ఖమ్మంలో పని చేసే జర్నలిస్టులందరికీ మంత్రి పువ్వాడ నేతృత్వంలో లబ్ది జరుగుతుందని రవిచంద్ర తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని ఘనంగా సన్మానించిన మంగీలాల్ నాయక్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం జిల్లా కేంద్రం నందు గల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ సంజీవరెడ్డి భవనం నందు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఖమ్మం జిల్లాకు రెండవసారి జిల్లా అధ్యక్షులుగా నియమితులైనందుకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చంతో హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్. కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు నున్నా కృష్ణయ్య, జిల్లా సోషల్ మీడియా కో–కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, మండల నాయకులు బోడా వీరు నాయక్, బాణోత్ మంగు నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ మంత్రులు పువ్వాడ, హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన జర్నలిస్టులు

### మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, హరీష్ రావులకు టీజేఎఫ్ కృతజ్ఞతలు..

### ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే జిల్లా మహాసభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందిస్తామని హైదరాబాద్ లో జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో సీఎం కేసీఆర్ ఆమోదించడం పట్ల ఖమ్మం జిల్లా టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా గురువారం సీఎం కేసీఆర్,మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, తన్నీరు హరీష్ రావు చిత్ర పటాలకు క్షీరభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి టీయూ డబ్ల్యూయుజె(ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, బొల్లం శ్రీనివాసరావు, టెంజూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ,శెట్టి రజినీకాంత్‌లు మాట్లాడుతూ జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం కేసీఆర్ గారిని మెప్పించి, క్యాబినెట్ ఆమోదంకు కృషి చేసి జిల్లాలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలం ఇప్పించేందుకు కృషి చేయడం పట్ల జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దుంపల భాస్కర్, సంతోష్, చక్రవర్తి, సహాయ కార్యదర్శి జానిపాషా, టివిజేఏ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నాగరాజు, ఫయాజ్, మంద శరత్, పానకాలు, ఫొటోగ్రాఫర్ ల అధ్యక్షులు రాజు,రవి, నగర కమిటీ కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టెంజూ అధ్యక్ష,కార్యదర్శులు యలమదల జగదీశ్, అశోక్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలి : వ్యకాసం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో శుక్రవారం మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సంఘం ఆలిండియా కార్యదర్శి బి వెంకట గారు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకమంది పేదలు రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో పేదలు, ఆకలితో ,దరిద్రంతో,బాధపడుతున్నారని పేదల నాదుకోవడం కోసం కూలి బంధు, కూలిభీమా, పథకం తేవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ పేదల మీద భారాలను మోపుతుందని అన్ని రంగాల్లో కార్పొరేట్లను అభివృద్ధి చేస్తుందని ఇది పేదలకు నష్టమని ఆయన అన్నారు ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తుందని న్యాయవ్యవస్థను కూడా నాశనం చేస్తుందని ఆర్ఎస్ఎస్ భావజాల వ్యాప్తిని అమలు చేస్తుందని బిజెపికి వ్యతిరేకంగా పేదలందరినీ ఐక్యం చేయాలని ఆయన అన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరు వెంకట్రాములు మాట్లాడుతూ పేదలందరికీ రేషన్ షాపుల ద్వారా కేరళ తరహాలో 17 రకాల నిత్యావసర వస్తువులను రాష్ట్రం కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ గారు, సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు గారు, జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, గారు పొన్నెకంటి సంగయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు కొండబోయిన నాగేశ్వరరావు ,వడ్లమూడి నాగేశ్వరరావు, కెవి రెడ్డి ,టీ రాధాకృష్ణ ,వత్సవాయి జానకిరాములు, బంధం శీను, తూము సుధాకర్, వేల్పుల భద్రయ్య ,అంగిరేకుల నరసయ్య,గాయం తిరుపతిరావు ,దుగ్గి వెంకటేశ్వర్లు ,చల్లా నాగేశ్వరరావు,గుమ్మా నరసింహారావు, మూడు గన్య ,తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ డా.రాజశేఖర్

### మీ హరిత స్ఫూర్తి బాగుంది

### ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఏవో డాక్టర్ కే రాజశేఖర్ గౌడ్ కు ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ కితాబు

### గ్రీన్ ఇండియా చాలెంజ్ 5.0 జెర్సీ ఆవిష్కరణ

**వైరా, మే 18, కెరటం న్యూస్**



"మీ హరిత స్ఫూర్తి బాగుంది.. మారుమూల గ్రామాల్లో మొక్కలు నాటడం నాకు నచ్చింది. దేవాలయాల్లో మీరు నాటిన జమ్మి మొక్కలు నాకు ఎంతో ఆనందాన్ని కలిగించాయి. ఇదే ఒరవడి మున్ముందు రోజుల్లో కొనసాగించాలి." అంటూ గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఏవో డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బుధవారం ప్రగతిభవన్లో రాజశేఖర్ గౌడ్ సంతోష్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తు లక్ష్యాలను కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు.. ఈ సందర్భంగా రాజశేఖర్ గౌడ్ చేస్తున్న సేవలను చూసి సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇండియా ఛాలెంజ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల్లో పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య ను భాగస్వామ్యం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులకు ఇండ్లస్థలాల కేటాయింపుపట్ల హర్షణీయం

### సిఎం, మంత్రి అజయ్, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన టియుడబ్ల్యూజె(ఐజెయు)

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టుల నివాస స్థలాలకు సంబంధించి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది. గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 23 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం విధితమే. ముఖ్యమంత్రి కేసిఆర్ హామీ మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి మేరకు ఈ స్థలాల కేటాయింపు జరిగిందని టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటీ తెలిపింది. సుదీర్ఘకాలంగా ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు అండగా నిలబడి ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా మంత్రి అజయ్ కుమార్ పట్టువదలని విక్రమార్కునిలా జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు కోసం కృషి చేశారని ఐజెయు జిల్లా కమిటీ తెలిపింది. వీలైనంత త్వరలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందజేయాలని కోరుతూ విశేష కృషి చేసిన మంత్రి అజయ్ కుమార్ కు ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి టియుడబ్ల్యూజె (ఐజెయు) కృతజ్ఞతలు తెలిపింది. కృతజ్ఞతలు తెలిపిన వారిలో టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాం నారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నేషనల్ కౌన్సిల్ నెంబర్ రవీంద్ర శేషు, రాష్ట్ర నాయకులు ఎన్ వెంకట్రావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు మాటేటీ వేణు, స్వామినేనిమురారి, అక్రిడేషన్ కమిటీ మెంబర్లు శ్రీనివాస్ రెడ్డి బి వి సత్యనారాయణ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆలస్యం అప్పారావు, జాకీర్, ప్రెస్ క్లబ్ బాధ్యులు ఉన్నారు.



# వైద్య రంగంలో..

# కలికితురాయి

## తెలంగాణకు మణిహారంలా వెలుగొందుతున్న ఖమ్మం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్

ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే పాట నుండి స్వరాష్ట్రం సాధించుకున్న తరువాత నేను పోను బిడ్డో ప్రయివేటు దకాఖానకు అనేలా ప్రభుత్వ ఆస్పత్రులు సరికొత్త రూపును సంతరించుకున్నాయి. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా దినదినాభివృద్ధి చెందుతూ సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో నేడు నిత్యం వేలాది మంది పేదల ప్రాణాలకు భరోసా నిస్తూ, ఖమ్మం ప్రభుత్వప్రధాన వైద్యశాల వైద్య సేవల్లో తెలంగాణనే ప్రముఖ స్థానం దక్కించుకుంటూ సేవల్లో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు ఎదిగింది. యావత్ తెలంగాణ రాష్ట్రానికి మణిహారంలా, ప్రభుత్వ వైద్యరంగంలో కలికితురాయిలా విరాజిల్లుతోంది... పేదలకు అందిస్తున్న వైద్య సేవల్లో ఇప్పటికే ఎన్నో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల అవార్డులు, ప్రశంసలు, సర్టిఫికెట్లు అందుకుని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే నెంబర్ వన్‌గా దూసుకెళుతోంది. ఇటీవల కొత్తగా ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు నర్సింగ్ కళాశాల కూడా ప్రభుత్వం మంజూరు చేయడంతో పాటు ఈ ఏడాది మెడికల్ కాలేజీ ప్రారంభమైంది. దీంతో పాటు అధునాతన వైద్య సేవలైన గుండె, కిడ్నీ, క్యాన్సర్ పరీక్షలు, బ్రెస్ట్ ఫీడిరగ్ మిల్క్‌బ్యాంకు, అక్సీజన్ బెడ్లు, కోవిడ్ ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ఆక్సీజన్ తయారు చేసుకునే ట్యాంకులు ఇలా అనేక రకాల ఖరీదైన వైద్య విభాలను కలిగి ఉండి ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా మకుటాయమానంలా తిరుగులేని సేవలు అందిస్తూ ఖమ్మం ప్రభుత్వప్రధాన ఆస్పత్రి అలుపెరగని సేవలు అందిస్తోంది.

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఆరున్నర దశాబ్దాలుగా అలుపెరగని సేవలు..

వంద పడకలతో ఆరంభమై ఆరొందల పడకలకు అప్‌గ్రేడ్

సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ ప్రత్యేక చొరవతో ఇటీవల మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీతో మరింత అభివృద్ధి

నేను పోను బిడ్డో ప్రయివేటు దవాఖానకు అనేలా అత్యున్నత వైద్యం

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుండి అనేక అవార్డులు, ప్రశంసలు

తాజాగా 'బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్' గా కేంద్రం గుర్తింపు, సర్టిఫికెట్ జారీ








# వైద్యరంగంలో కలికితురాయి..









## ఇంతింతై వటుడింతై..

ఉమ్మడి ఏపీలో అరకొర సౌకర్యాలతో కునారిల్లుతూ నెట్టుకొచ్చిన ఖమ్మం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ నేడు కార్పొరేట్ వైద్యశాలలకు ఏమాత్రం తగ్గకుండా ఆధునిక సౌకర్యాలతో తులతూగుతోంది. తెలంగాణ సాధించుకున్న తరువాత స్వరాష్ట్రంలో ఏడాది కేడాది తను అప్ గ్రేడ్ అవుతూ పేదలకు మరిన్ని సేవలు అందిస్తోంది. ఇప్పటికే అనేక సేవల్లో తెలంగాణలోనే ప్రత్యేకత కలిగిన ఆస్పత్రిగా విరాజిల్లుతోంది. సరిగ్గా 65ఏండ్ల కిందట నాటి సీఎం చేతులమీదుగా ప్రారంభమైన ఖమ్మం ప్రభుత్వ ప్రధాన అస్పత్రి నేడు వివిధ రకాల సేవలతో పేదల ప్రాణాలు నిలిపే ఆధునిక దేవాలయంలా వేనోళ్ల కొనియాడబడుతోంది. ఇటీవల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆస్పత్రిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సకల సేవలు అందించేందుకు గాను మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఆరున్నర దశాబ్దాలుగా నిరాటంకంగా 24గంటలూ సేవలు అందిస్తోన్న ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిపై కెరటం న్యూస్ ప్రత్యేక కథనం...

## ఇదీ ఆస్పత్రి ప్రస్థానం....

1956లో నాటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా 100పడకల ఆస్పత్రిగా ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తన సేవలు ప్రారంభించు కున్నది. అనంతరం వివిధ దశల్లో తన స్థాయిని పెంచుకుంటూ నేటికి 550 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ అవుతూ వచ్చింది. ఈ ప్రస్థానంలో ఎన్నో మైలు రాళ్లు అధిగమించింది కూడా. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి తన సేవల్లోనూ, ఉత్తమ సేవలు అందించి అవార్డులు గెలుచు కోవడంలోనూ తెలంగాణకు మణిహారంలా వర్ధిల్లుతోంది. ఈ ఆస్పత్రి పరిధిలో సత్తుపల్లి, పెనుబల్లిలో ఏరియా ఆస్పత్రులు న్నాయి. తొలుత 100 పడకలతో ఆరంభమై 2000 సంవత్సరంలో 250బెడ్లకు అప్ గ్రేడ్ అయింది. అనంతరం 2017లో మరో 150 పడకలు, 2019లో 100 పడకలు, ఇటీవల కోవిడ్ నేపథ్యంలో కార్డియాక్ డిపార్ట్మెం టుకు 10, యూరాలజీ డిపార్ట్మెంటుకు 10పడకలు, ఇటీవల నిర్మించిన మాతాశిశు కొత్తగా ఆస్పత్రికి 150బెడ్లు కూడా ఉన్నాయి. మొత్తం మీద 550పడకలతో తన సేవలు అందిస్తోంది.

## సేవల్లో వైద్యసిబ్బంది..

ఆరున్నర దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న ఖమ్మ ప్రధాన ఆస్పత్రిలో ప్రస్తుతం పలు కీలక వైద్యుల నియామకంతోపాటు ఇటీవల ఆస్పత్రికి మంజూరైన అనేక రకాల అత్యాధునిక వైద్య పరికరాలు జిల్లా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుస్తోంది. ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో 75 మంది వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, నర్సులు కలుపుకుని 117 మంది స్టాఫ్,





శానిటేషన్ వర్కర్లు, పేషెంట్ కేర్ టేకర్స్, సెక్యూరిటీ సిబ్బంది, తదితర సిబ్బంది కలుపుకుని మొత్తం సుమారు 250మంది వరకూ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు.

## నిపుణులైన వైద్యుల పర్యవేక్షణ...

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో వివిధ విభాగాలలో నిపుణులైన వైద్య సిబ్బంది నిరంతరం సేవలు అందిస్తున్నారు. ప్రధానంగా జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్స్ ఉన్నారు. అర్థోపెడిక్ సర్జన్స్, గైనకాలజిస్టులు, చిన్నపిల్లల వైద్యులు, నవజాత శిశు వులను ప్రత్యేకంగా



పెరుగుదల, లోపాలను గుర్తించేందుకు గాను టిఫా స్కాన్ కూడా అందుబాటులో ఉంది. పిల్లలకు ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేసుకున్న ఏకైక ఆస్పత్రి కూడా ఇదే. ఇటీవల కోవిడ్ సమయంలో చిరాగ్ ఫౌండేషన్ వారు హాస్పిటల్కు 12 ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు అందజేశారు. సత్యసాయి సేవా సమితి వారు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ద్వారా 35, ప్రభుత్వం నుండి 25, సేవ్ ది చిల్డ్రన్ సంస్థనుండి 10 కలుపుకుని ఆక్సిజన్ కాన్సన్ట్రే టర్లు ప్రస్తుతం ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయి.

## తాజాగా బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్‌గా కేంద్రం గుర్తింపు...

తన కీర్తి కిరీటంలో ఇప్పటికే ఎన్నో రకాల అవార్డులను పొందు పరుచుకున్న ఖమ్మం జిల్లా దవాఖానకు తాజాగా 'బ్రెస్ట్ ఫీడిరగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్' గుర్తింపు దక్కింది. ముర్రుపాలు అందించడం, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించేలా అవగాహన కల్పించే దవాఖానలకు 'బేబీ బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటివ్' (బీఎఫ్‌హెచ్ఐ)లో భాగంగా ఈ సర్టిఫికెట్ అందజేయనున్నారు. ఖమ్మంతో కలిపి రాష్ట్రంలో ఆరు దవాఖానలకు మాత్రమే బీఎఫ్‌హెచ్ గుర్తింపు పొందాయి. సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో జిల్లాలోని ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయనడానికి ఇది మరో నిదర్శనంగా నిలిచింది.



### కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా ఖమ్మంలో సేవలు..

**నందగిరి శ్రీను, టీఎన్జీఓ కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు, ఎంసీహెచ్ ల్యాబ్ ఇంచార్జీ**



ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ సేవలు అన్నింటా ప్రజలకు అందుబాటులో ఉంటూ, అలుపెరగని సేవలు అందిస్తోంది. మంత్రి అజయ్ కుమార్ సహకారం, అత్యుత్తమ సేవల్లో తులతూగుతూ అత్యంత ఖరీదైన గుండె, చాతీ తదితర వైద్య సేవల్లో ముందు వరుసలో ఉంది. న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్, డయాలసిస్ సెంటర్, కోవిడ్, టీబీ, న్యూరో సర్జన్, కార్డియాక్, యూరాలజీ, డెంటల్, చెవిటి, మూగ, తదితర సేవలు అందించే వైద్యులు అందుబాటులో ఉన్నాయి.

### మంత్రి అజయ్‌గారి అండతో ఖమ్మం హాస్పిటల్‌కు మహర్దశ..

**ఆర్‌వీఎస్ సాగర్, జిల్లా ఆస్పత్రి కార్యాలయ పర్యవేక్షకులు, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి**



జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గారి ప్రత్యేక చొరవతో ఖమ్మం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందుతోంది. యావత్ తెలంగాణకే మణిహారంలా వెలుగొందుతోంది. ఇటీవల జిల్లాకు మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ రావడం ఉమ్మడి ఖమ్మం జిల్లా బిడ్డలకు వరంలాంటిది. ఇప్పటికే ఆధునిక వైద్య చికిత్సల్లో ముందు వరుసలో ఉన్న ఖమ్మం హాస్పిటల్ రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి జిల్లా ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలువనుంది.

### మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి చొరవతో మెడికల్ కాలేజీ, అత్యాధునిక సౌకర్యాలు..

**డా. వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరింటెండెంట్**



ఖమ్మం ప్రధాన ఆస్పత్రిలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి చొరవ, ప్రత్యేక శ్రద్ధతో అస్పత్రిలో అనేక ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. కలెక్టర్ వీపీ గౌతమ్ నిరంత పర్యవేక్షణతో ప్రజల ప్రాణాలకు ముప్పు తలెత్తకుండా వైద్య సేవలు అందిస్తున్నాం. మంత్రి అజయ్ నిత్యం వైద్య సేవలపై సూచనలు చేస్తున్నారు. సెప్టెంబర్ 2020లోనే 13మెట్రిక్ టన్నుల కెపాసిటీతో లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకును మంత్రి పువ్వాడ అజయకుమార్ చొరవతో ఏర్పాటుచేసుకున్నారు. నెలరోజుల్లో సీటీ స్కాన్, ఎమ్మార్ై, బ్రెస్ట్ మిల్క్ బ్యాంకు, క్యాన్సర్ లెవెల్ -2కు సంబంధించి పరికరాలు, ప్రధానంగా సుమారు రూ.7.5 కోట్ల విలువచేసే కార్డియాక్ క్యాటలాగ్ ఎక్విప్ మెంట్లు కూడా ఇక్కడ ఏర్పాటుచేసుకున్నాం. ఇటీవల మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీరావడం గొప్పవరం.